మహాలక్ష్మి వేంకటేశ్వస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి మహేందర్‌రెడ్డి

బీఆర్ఎస్ అభ్యర్థిగా పట్నం నరేందర్‌రెడ్డి నామినేషన్

మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నరేందర్‌రెడ్డి కుటుంబ సభ్యుల పూజలు

నామినేషన్ అనంతరం విజయ సంకేతాన్ని చూపుతున్న మంత్రి, ఎమ్మెల్యే

కొడంగల్, నవంబర్ 9 : బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర్భవనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అంత కుముందు పట్టణంలోని శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకొని నామినేషన్ పత్రాన్ని స్వామి వారి సన్నిధిలో ఉంచి పూజలు చేశారు. మధ్యాహ్నం బీఆర్ఎస్ శ్రేణులు కౌన్సిలర్ మధుసూదన్‌రావుయాదవ్, కోట్ల యాదగిరి తదితరులు తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల అధికారికి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తరపున మొదటగా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు మంత్రి కలిసి మరుసటి సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు తరలివచ్చారు.

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్లు సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

హ్యాట్రిక్ విజయం ఖాయం

చేవెళ్లలో ఎమ్మెల్యేగా కాలె యాదయ్య గెలుపు తథ్యం

కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు

రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

చేవెళ్లలో నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య

జనసంద్రంగా చేవెళ్ల.. షాబాద్ చౌరస్తా నుంచి చేవెళ్ల పట్టణం వరకు భారీ ర్యాలీ

రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య

షాబాద్, నవంబర్ 9 : ఉమ్మడి రంగారెడ్డిజిల్లాను బీఆర్ఎస్ కంచుకోటగా మారుస్తామని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని రాష్ట్ర గనులు, భూగర్భవనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలె యాదయ్య నామినేషన్ కార్యక్రమానికి మంత్రితో పాటు చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. నియోజకవర్గంలోని షాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, నవాబుపేట మండలాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు. కాలె యాదయ్య ఉదయం ఇంటి వద్ద తన తల్లి లక్ష్మమ్మ ఆశీర్వాదం తీసుకుని, నవాబుపేట మండలంలోని ఎల్లకొండ శివాలయం, సాయిబాబా, చేవెళ్ల శ్రీ వేంకటేశ్వరస్వామి, చిలుకూరు బాలాజీ దేవాలయాల్లో ఎమ్మెల్యే పూజలు చేశారు. అనంతరం షాబాద్ చౌరస్తా నుంచి చేవెళ్ల పట్టణం వరకు ర్యాలీ నిర్వహించారు. చేవెళ్ల పట్టణమంతా గులాబీమయంగా మారింది. కళాకారులు ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు కర్ణాటకలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీజేపీకి క్యాడర్ లేదని చెప్పారు. చేవెళ్ల నుంచి ఎమ్మెల్యేగా కాలె యాదయ్య విజయం సాధించనున్నట్లు తెలిపారు. చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్లలో కాంగ్రెస్, బీజేపీలు గల్లంతు కావడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మరోసారి ఆశీర్వదిస్తే...హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తానన్నారు. ఈసీ, మూసీ వాగులపై పది వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. అభివృద్ధి పనులు మధ్యలో ఆగిపోవద్దని, మళ్లీ సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ మెంబర్ చిల్కమర్రి నర్సింహులు, ఆయా మండలాల జడ్పీటీసీలు పట్నం అవినాశ్‌రెడ్డి, మర్పల్లి మాల తీకృష్ణారెడ్డి, కాలె శ్రీకాంత్, గోవిందమ్మ, కాలె జయమ్మ, ఎంపీపీలు మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి, గునుగుర్తి నక్షత్రం, గోవర్ధన్‌రెడ్డి, కాలె భవానీ, మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ మంగళి బాల్‌రాజ్, మాజీ జడ్పీటీసీ కొంపల్లి అనంతరెడ్డి, ఉద్యమకారుడు దేశమళ్ల ఆంజనేయులు, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధర్మన్నగారి వెంకట్‌రెడ్డి, ఆయా మార్కెట్ కమిటీల చైర్మన్లు మిట్ట వెంకటరంగారెడ్డి, గూడూరు నర్సింగ్‌రావు, పాపారావు, డాక్టర్ ప్రశాంత్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, నర్సింగ్‌రావు, మహేందర్‌రెడ్డి, గోపాల్, వాసుదేవ్‌కన్నా, నాగిరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు దేశమళ్ల ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, మంగళి యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, వెంకటయ్య, నర్సింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, కొలన్ ప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, రమేశ్‌యాదవ్, నర్సింహులు గౌడ్, వెంకటయ్య, గణేశ్‌గౌడ్, జయవంత్, గిరిధర్‌రెడ్డి, తోట శేఖర్, నరేందర్‌గౌడ్, రవికాంత్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు

బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి నామినేషన్ దాఖలు

భారీ ర్యాలీ చేపట్టిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు



రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కిషన్‌రెడ్డి

కిషన్‌రెడ్డికి మద్దతుగా భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులతో జనసంద్రమైన ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం, నవంబర్ 9 : ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గురువారం తమ నామినేషన్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఉదయం ఆయన నగరంలోని తిరుమలహిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేసి అక్కడి నుంచి ఇబ్రహీంపట్నంలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయం నుంచి ఆయన అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని అంబేద్కర్‌కు పూలమాలవేసి అక్కడి నుంచి భారీ ర్యాలీగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకొని నామినేషన్ పత్రాలను అందజేశారు. మంచిరెడ్డితో పాటు హయత్‌నగర్ మాజీ జడ్పీటీసీ నోముల కృష్ణ, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, రిటర్నింగ్ అధికారి వద్దకు వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు, ప్రజలు తరలిరావడంతో ఇబ్రహీంపట్నం ప్రాంతం జనసంద్రంగా మారింది. నామినేషన్ సందర్భంగా సాంప్రదాయ ప్రకారం బోనాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలు, కళాకారుల ప్రదర్శనలతో భారీ ర్యాలీ నిర్వహించారు.